ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.07.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పర్యటిస్తారు.

2. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే సహకార మంత్రిత్వ శాఖ ఐదో వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

3. భారత్ కు ఎరువులు, ముడిసరుకులను తీసుకువస్తున్న 15 ఓడలు హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

4. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా లండన్‌లో నిన్న రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

------------------------------

**PM - VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మొదటగా ఇండోనేషియా చేరుకుని జకార్తాలో ఆ దేశాధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. 2018 మే లో భారత్-ఇండోనేషియా సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెరిగిన తర్వాత మోదీ అక్కడ పర్యటించడం ఇదే తొలిసారి.. అలాగే చారిత్రక నగరమైన యోగ్యకర్తాలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శిస్తారు. భారత్ కు రక్షణ పరంగా ఎంతో కీలకమైన

మలక్కా జలసంధి భద్రతపైనా ఇరు దేశాలు చర్చించనున్నాయి. పర్యటనలో భాగంగా ఈ నెల 8న మోదీ మెల్‌బోర్న్ చేరుకుంటారు. అక్కడ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి 3వ భారత్-ఆస్ట్రేలియా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, సైబర్ సెక్యూరిటీ, కొత్త సాంకేతికతలపై చర్చలు జరగనున్నాయి. చివరిగా జూలై 10-11 తేదీల్లో మోదీ న్యూజిలాండ్‌లో పర్యటిస్తారు. 40 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అక్కడ ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో భేటీ అయి వాణిజ్యం, రక్షణ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. ఈ మూడు దేశాలలోనూ మోదీ అక్కడి భారతీయ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**NSD**

---------------------------

**SHAH-COOPERATION MININSTRY**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే సహకార మంత్రిత్వ శాఖ ఐదో వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. సహకార్ సమృద్ధి దార్శనికతకు అనుగుణంగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా అమిత్ షా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వీటిలో 232 ధాన్యపు నిల్వ గిడ్డంగుల ప్రారంభం, సహకార్ వన్ భూమి పూజ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో టిష్యూ కల్చర్ సౌకర్యాల భూమి పూజ, నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్, జియో-ట్యాగ్ మొబైల్ యాప్, ఎన్‌డిడిబి మిల్క్ సప్లై రివ్యూ డ్యాష్‌బోర్డ్ పోర్టల్‌ల ప్రారంభోత్సవాలు ఉన్నాయి. అలాగే, 50 వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఈ-ప్యాక్స్ గా మారనున్నాయి. BBSSL, ఐసీఏఆర్ మధ్య విత్తన వ్యవస్థల బలోపేతం కోసం అవగాహన ఒప్పందం కుదరనుంది. ఈ వేడుకలో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, సహాయ మంత్రులు క్రిషన్ పాల్ గుర్జర్, మురళీధర్ మోహోల్ సహకార రంగ ప్రతినిధులు పాల్గొంటారు.

**NSD**

---------------------------

**REV JAISHANAKR-QATAR**

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఖతార్, బహ్రెయిన్, కువైట్, ఒమన్ దేశాలలో పర్యటనలో భాగంగా దోహా చేరుకున్నారు. దోహాలో ఖతార్ ప్రధాన మంత్రి , విదేశాంగ మంత్రి మహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ బిన్ జాసిమ్ అల్థానీతో సమావేశమై, ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, భద్రత వంటి ద్వైపాక్షిక సహకార అంశాలపై సమీక్ష జరిపారు.

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతమయ్యేలా ఈ సమావేశం జరిగిందని విదేశాంగ మంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 2028-29 కాలపరిమితికి భారతదేశ అధికారిక ప్రచారాన్ని ప్రారంభించేందుకు జైశంకర్ ఈ నెల 13న అమెరికాలోని న్యూయార్క్ కు వెళ్లనున్నారు. ఆ తర్వాత ఈ నెల 14, 15 తేదీల్లో బ్రస్సెల్స్ లో జరిగే 3వ ఇండియా-ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ సమావేశానికి హాజరై, ఈయూ బెల్జియం దేశాల ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు.

**NSD**

---------------------------

**NADDA-FERTILIZERS**

భారత్ కు ఎరువులు, ముడిసరుకులను తీసుకువస్తున్న 15 ఓడలు హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఓడలలో, LMT యూరియాతో 8 ఓడలు, ఎల్ఎమ్‌టి DAP తో 4 ఓడలు, ఎల్ఎమ్‌టి సల్ఫర్‌తో 3 ఓడలు భారత్ కి వస్తున్నాయని, మరో 5 ఓడలు త్వరలో బయలుదేరతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. పశ్చిమాసియా వివాదం వల్ల సరఫరా కు తీవ్ర అంతరాయం కలిగిందని, దీనివల్ల ఎరువుల ధరలు పెరిగి, రవాణా సమయం ఎక్కువైందని కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతు ప్రయోజనాలకు పూర్తి రక్షణ కల్పించామని చెప్పారు. ఎరువుల కర్మాగారాలకు సహజ వాయువు సరఫరాను తిరిగి 100 శాతానికి పునరుద్ధరించడంతో పాటు, దేశ వార్షిక అవసరమైన ఎల్ఎమ్‌టిలలో 51 శాతానికి పైగా ఎరువుల నిల్వలను ప్రభుత్వం ఇప్పటికే సురక్షితం చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**SHIVRAJ CHOUHAN-VB GRAM G**

వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్– VB-G RAM-G చట్టం-2025 ఈ నెల మొదటి తేదీ నుంచి విజయవంతంగా అమల్లోకి వచ్చినందుకు - కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలకు 25 వేల కోట్ల రూపాయలకు పైగా తొలి విడత నిధులను విడుదల చేసిన మంత్రి, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గ్రామీణాభివృద్ధి మంత్రులతో కలిసి పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాల వద్ద తగిన నిధులు అందుబాటులో ఉండి, గ్రామీణ కార్మికులకు 15 రోజులలోపు వేతనాలు చెల్లించేలా ఈ నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని 2 లక్షల 86 వేల గ్రామ పంచాయతీలలో 7 లక్షల 50 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. మొదటి వారంలోనే అనేక గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభమై, లక్షలాది మంది గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు.

బైట్ ..........

**NSD**

---------------------------

**REV MANDAVIYA-CYCLING**

సైక్లింగ్ వల్ల గుండె, శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంటాయని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం 80వ సంచికలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ... నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ రద్దీ సమస్యలకు కూడా సైక్లింగ్ ఒక సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

తొమ్మిది వేల మందికి పైగా ప్రజలు కమ్యూనిటీ రన్, సైకిల్ ర్యాలీలో పాల్గొనడంతో పాటు జుంబా, యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ప్రజలు ప్రతిరోజూ కనీసం ఒక గంటపాటు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండి, ఆ సమయాన్ని వ్యాయామం, క్రీడలు వంటి శారీరక కార్యకలాపాలకు కేటాయించాలని మంత్రి పిలుపునిచ్చారు. తద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు.

**NSD**

---------------------------

**AYODHYA TEMPLE TRUST MEETING**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఈరోజు  తన సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. విరాళాల లెక్కింపుపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికతో పాటు పలు ముఖ్యమైన పరిపాలనా, ఆర్థిక విషయాలపై చర్చించనున్నారు. ముందుగా ఈ సమావేశం మణిరామ్ ఛావ్నిలో జరగాల్సి ఉండగా, ఇప్పుడు వేదికను రామాలయ ప్రాంగణానికి మార్చారు. జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, ట్రస్టీ డాక్టర్ అనిల్ మిశ్రా సమర్పించిన రాజీనామా లేఖల పరిశీలనతో సహా, సిట్ ఇచ్చిన తాత్కాలిక నివేదికను సభ్యులకు వివరించనున్నారు. అలాగే, రామాలయ భవిష్యత్తు నిర్వహణ ఏర్పాట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ-వ్యయాల నివేదిక, బ్యాలెన్స్ షీట్ ఆమోదంపై చర్చించనున్నారు.

**NSD**

---------------------------

**CONSUMER PROTECTION - IGE**

స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరగనున్న వినియోగదారుల రక్షణ చట్టం,విధానం పై అంతర్జాతీయ నిపుణుల బృందం తొమ్మిదో సమావేశానికి భారత్ అధ్యక్షత వహించనుంది. ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 8వ తేదీ వరకు ఈ సదస్సు జరుగుతోంది. వినియోగదారుల రక్షణ చట్టాలు , విధానాలలో ఎదురవుతున్న కొత్త సవాళ్లపై

చర్చించడానికి సభ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, వినియోగదారుల రక్షణ అధికారులు, విద్యావేత్తలు ఈ సదస్సులో పాల్గొంటారు.

భారత వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖారే ఈ మూడు రోజుల సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో వినియోగదారుల సమాచారం, విద్య, స్థిరమైన వినియోగం, అంతర్జాతీయ మార్కెట్లలో వినియోగదారుల రక్షణ చట్టాల అమలు, సరిహద్దు వినియోగదారుల రక్షణ వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.

**NSD**

**---------------------------**

**MAHA RAIN KILLED**

ముంబైలోని మన్‌ఖుర్ద్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా రాత్రి మూడంతస్తుల ఇళ్లు కూలిపోవడంతో ఆరుగురు మరణించగా ఒకరు గాయపడ్డారు. శిథిలాల కింద మరొకరు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందితో కూడిన బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

**NSD**

**---------------------------**

**EVE IMD**

ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, మధ్యప్రదేశ్‌లలో ఈరోజు  భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఒడిశా, సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్ , ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.  అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక, , తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.

**NSD**

**---------------------------**

**WOMENS T20 WC**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా లండన్‌లోని లార్డ్స్ మైదానంలో నిన్న రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 17.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది.

**NSD**

**--------------------------**

**SHUKLA** **MP-I**

**06.07.2026**

**AYODHYA TEMPLE TRUST MEETING**

The Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust has convened a meeting of its members today, to deliberate on several important administrative and financial matters, including the findings of the Special Investigation Team (SIT) probing the counting of donations received by the trust. Earlier the meeting was scheduled to take place at Maniram Chhavni around 3 PM, but now the venue has been changed and the meeting will be held at the premises of Ram Temple. More from our correspondent:

**V/C-SUSHIL**

***According to an official notice issued on June 28, 2026, the agenda of the meeting includes consideration of the resignation letters submitted by General Secretary Champat Rai and Trustee Dr. Anil Mishra. Members will also be briefed on the interim report of the SIT regarding the counting of donations received through the Trust's donation boxes. The meeting will further deliberate on arrangements related to the future management of the Ram Temple. Another key item on the agenda is the presentation and approval of the unaudited income and expenditure statement, balance sheet, and other financial documents for the financial year 2025-26.***

***The notice also provides for discussion on any other matter with the permission of the Chairman. Sushil Chandra Tiwari Akashvani News, Lucknow.***

**CB/SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0408**

**SHUKLA** **MP-I**

**06.07.2026**

**SHAH-COOPERATION MININSTRY**

Union Minister of Cooperation Amit Shah will attend the 5th Foundation Day Ceremony of the Ministry of Cooperation in New Delhi today. The Ministry said, the ceremony will be held in line with the vision of Sahakar Se Samriddhi.

On the occasion, Mr Shah will lay the foundation stone and inaugurate several key initiatives. These include inauguration of 232 grain storage godowns, Bhoomi Pujan of Sahakar Van, Bhoomi Pujan of tissue culture facilities in Uttar Pradesh and Maharashtra, launch of National Cooperative Database (NCD 3.0) and geo-tag mobile application, launch of National Dairy Development Board's (NDDB) Milk Supply Review Dashboard Portal. Meanwhile, initiatives related to productivity of dairy animals under Cooperative Inputs and Services Delivery Multi-State Limited, inauguration of Cooperative Milk Producers Organisation Multi-State Limited, inauguration of Gomay Cooperative Society Multi-State Limited, and unveiling of two major initiatives of National Urban Co-operative Finance and Development Corporation (NUCFDC) - Sahakar CBS and Sahakar Sahyogi will also take place. During the programme, 50 thousand Primary Agricultural Credit Societies (PACS) will transform into e-PACS.

During the programme, Bharatiya Beej Sahakari Samiti Limited (BBSSL) and Indian Council of Agricultural Research will sign a Memorandum of Understanding for strengthening seed systems and model bye-laws for dairy cooperative societies and a book highlighting the achievements of the Ministry will be released.

Fisheries, Animal Husbandry and Dairying Minister, Rajiv Ranjan Singh alias Lalan Singh, Chief Minister of Rajasthan, Bhajan Lal Sharma, and Minister of State for Cooperation, Krishan Pal Gurjar, and Murlidhar Mohol will also attend the event. The Ministry noted that representatives of national cooperative institutions, cooperative federations, cooperative banks, dairy cooperatives, Bharat Taxi, PACS and other stakeholders from the cooperative sector will also attend the programme.

In the last five years, the Ministry has undertaken several transformative initiatives for Primary Agricultural Credit Societies, cooperative banks, dairy cooperatives, urban cooperatives, national-level

cooperative institutions and multi-state cooperative societies.

**CB/ARZOO/ANUPAM/0422**

**SWATI** **EP-I**
**05.07.2026**

**EVE IMD**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall tomorrow over Chhattisgarh, Gujarat, Konkan and Goa, Madhya Maharashtra, East Rajasthan, Himachal Pradesh, Karnataka, Kerala, Mahe, Madhya Pradesh. Parts of Delhi, Haryana, Chandigarh, Jammu and Kashmir, Ladakh, Odisha, Saurashtra, Kutch, Uttarakhand and north-eastern states are also expected to receive moderate to heavy rainfall tomorrow. IMD further predicted thundersqualls tomorrow over parts of Andaman and Nicobar Islands, Coastal Karnataka, North Interior Karnataka and Telangana.

Meanwhile, Delhi-NCR witnessed a sudden change in weather this afternoon with moderate rainfall lashing several parts of the region, bringing much-needed relief from the humid weather. <><><>

**PRIYA/1948 HRS**

**SWATI** **EP-I**
**05.07.2026**

**REV JAISHANAKR-QATAR**

**External Affairs Minister S Jaishankar began his official visit to West Asia today covering Qatar, Bahrain, Kuwait and Oman. On the first leg of his visit,** Dr Jaishankar reached Doha where he met Qatari Prime Minister and Foreign Minister Mohammed bin Abdulrahman bin Jassim Al Thani. Both the leaders reviewed various facets of bilateral cooperation especially energy, trade, investments, connectivity, security and people to people ties. In a social media post, External Affairs Minister said, the two leaders explored new opportunities for deepening the Strategic Partnership. Dr Jaishankar thanked him for ensuring the safety and well-being of the Indian community and appreciated his sharing of assessments on the West

Asia conflict and its impact.

**Dr Jaishankar will travel to New York in the United States on 13th of this month to launch India's official campaign for the UN Security Council tenure 2028-29. Dr Jaishankar will then attend the 3rd India-EU Trade and Technology Council meeting and interact with his EU and Belgian counterparts in Brussels on 14th and 15th of this month. <><><>**

**AKSHIT/2038**

**SWATI** **EP-I**
**05.07.2026**

**NADDA-FERTILIZERS**

The Chemicals and Fertilizers Ministry today said that a total of 15 vessels carrying fertilizers and fertilizer raw materials for India have safely crossed the Strait of Hormuz. The Ministry said that among the 15 vessels, eight vessels carrying 3.32 lakh metric tonnes (LMT) of urea, four vessels carrying 2.57 LMT of diammonium phosphate and three vessels carrying 1.11 LMT of sulphur are on their way to India. It added that five more vessels are scheduled to sail for India.

Union Minister for Chemicals and Fertilizers Jagat Prakash Nadda said that the West Asia conflict severely disrupted global supply chains, leading to higher fertilizer prices and longer shipment transit times. He noted that Indian Missions abroad actively assisted the Department of Fertilizers in establishing contact with potential global producers and suppliers. Mr. Nadda said that the Department of Fertilizers is continuously coordinating with State Governments to ensure regional availability and transparent distribution. He said that under the leadership of Prime Minister Narendra Modi, the government has ensured that the interests of farmers remain fully protected.

The Ministry also noted that the natural gas supply to fertilizer plants has been fully restored to 100 per cent from the temporary decline of around 65 per cent. The Ministry further said that it has secured 197.56 lakh metric tonnes of fertilizer stocks, meeting more than 51 per cent of the country's annual fertilizer requirement of 383.9 LMT. It noted that the coordinated efforts in fertilizer imports and domestic production have ensured adequate fertilizer availability across the country. <><><>

**SAUMYA/PRIYA/2042 HRS**

**SKS NP-I**
**05.07.2026**
**MAHA RAIN KILLED**

At least six persons were killed and one sustained injuries when a three-storey chawl (row tenement) collapsed in Mumbai's Mankhurd area amid heavy rains tonight. Officials said, one person is feared trapped under the debris, and a multi-agency operation, including personnel from the National Disaster Response Force (NDRF), is underway to locate him. As per officials from the Brihanmumbai Municipal Corporation (BMC), four women and a man were brought dead to the civic-run Shatabdi Hospital. Another man was declared dead at Rajawadi Hospital. One injured man is being treated at the BMC-run Rajawadi, they said. The incident occurred at Chawl No 5 in Janta Nagar, behind Hanuman Mandir, in the Mandala locality at around 8.30 pm, they said. As per preliminary information, two to three tenements forming part of the three-storey structure caved in, prompting a rescue operation by personnel from Mumbai Fire Brigade, police, BMC ward office and '108' ambulance services, the officials said. A search and rescue operation is continuing to pull out a person feared trapped under the debris, officials said, adding that a team from the NDRF had also arrived at the scene.<>

**PTI/0022 HRS**

**SHUKLA MP-I**
**06.07.2026**
**PM - VISIT**

Prime Minister Narendra Modi will be on a six-day visit to Indonesia, Australia and New Zealand beginning today. In the first leg of his 3-nation tour, Prime Minister will reach Indonesia today on a 3-day visit. This will be PM Modi's fourth visit to Indonesia and his first bilateral visit since the elevation of India-Indonesia ties to the level of Comprehensive Strategic Partnership in May 2018. During the visit, Prime Minister will hold bilateral discussions with Indonesian President Prabowo Subianto and review the progress made in the partnership. His main engagements will be in Jakarta, but the Prime Minister will also visit a cultural and historic city Yogyakarta. In

Jakarta, Prime Minister will address a large gathering of the Indian Diaspora. In Yogyakarta, Mr Modi will go to the Prambanan Temple complex. India and Indonesia will be collaborating on the conservation work there. Indonesia has always played an important role in the security and stability of the Malacca Strait maritime zone, which is a very important maritime zone for India, as it represents one of the country's most important sea lanes of communication. It is significant not only for India as an Indian Ocean nation, but probably for the global economy as well.

In the second leg of his tour, Prime Minister will reach Melbourne on 8th of this month on a 3-day visit, where he will participate in the third India-Australia Annual Summit with Australian Prime Minister Anthony Albanese. The conversations will cover emerging areas of the bilateral relations, in particular the critical minerals, the cybersecurity domain, supply chain resilience, emerging technologies, and others. During his visit, Prime Minister will also participate in the India-Australia CEOs Forum, where he will address a gathering of top business leaders from both countries. Prime Minister will also address a large gathering of the Indian Diaspora, who constitute a strong pillar of the India-Australia relationship.

On the third and last leg of his three nation visit, Mr Modi will be in New Zealand from 10th to 11th July. Prime Minister Narendra Modi will hold talks with his New Zealand counterpart Christopher Luxon. Both leaders will review the entire gamut of the bilateral relationship, which has seen significant progress in the last two years, especially in the areas of trade and commerce and defence. The visit to New Zealand will be the first visit by the Indian Prime Minister in 40 years. Mr Modi will also interact with prominent business and sports personalities. In a reflection of the strong people-to-people ties that exist between India and New Zealand, Prime Minister will address a large gathering of the Indian Diaspora during the visit.

**CB/SUPARNA/ANUPAM/0440**

**SHUKLA** **MP-I**
**06.07.2026**

**CONSUMER PROTECTION - IGE**

India will chair the Ninth Session of the Intergovernmental Group of Experts on Consumer Protection Law and Policy in Geneva, Switzerland. The session is being organised by the United Nations Trade and Development

(UNCTAD) between 6th to 8th of this month. The Ministry of Consumer Affairs, Food and Public Distribution said that the session will bring together Member States, international organisations, consumer protection authorities, academia and other stakeholders to deliberate on emerging issues in consumer protection law and policy. The Intergovernmental Group of Experts is the principal intergovernmental platform for cooperation and dialogue on consumer protection law and policy. Secretary, Department of Consumer Affairs, Nidhi Khare will chair the Session. The Secretary will preside over the three-day deliberations and guide discussions among Member States on key global consumer protection priorities. It will deliberate on consumer information and education, sustainable consumption, enforcement of consumer protection law in global markets, and cross-border consumer protection.

**CB/SAKLEN/RISHU/0456**

**SHUKLA** **MP-II**
**06.07.2026**
**WOMENS T20 WC**

In Cricket, Australia defeated England by 7 wickets to lift the ICC Women's T20 World Cup at Lord's in London last night. Chasing a target of 151 runs set by England, Australia scored 153 for three in 17.1 overs. Beth Mooney was the highest scorer for Australia with 64 runs. Phoebe Litchfield made 48 runs.

Earlier, Australia won the toss and opted to bowl first. Put to bat, England scored 150 for four in stipulated 20 overs. Skipper Nat Sciver-Brunt was top scored with an unbeaten 58 runs while Freya Kemp made 44 runs.

**VISHAL/CB/NET/0514**